# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

2026 జూలై 21 మంగళవారం

శ్రీ పరాభవ నామ సంవత్సరం

ఆషాఢ మాసం • శుక్ల పక్షం

సప్తమి తిథి

పేజీలు: 8 విల: రూ.5/-


## మా ఓటమికి గాయాలు ఓ కారణం..
## ఫిట్‌నెస్ మెరుగుపడాల్సిందే




• ఇంగ్లండ్ గడ్డపై టీ20 సిరీస్ చేజార్చినా.. వన్డే సిరీస్ అయినా గెలుస్తామనుకుని అది కూడా అప్పగించేసింది భారత జట్టు. పసులేని బాధింగ్ కారణంగా లార్డ్స్ వనర్డ్స్‌లో భారీ స్కోర్ సమర్పించుకున్న టీమిండియా.. రోహిత్ శర్మ శతకం కొట్టినా ఓటమిని తప్పించుకోలేకపోయింది. 1-2తో సిరీస్ కోల్పోవడంపై మీడియాతో మాట్లాడిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తమ పరాజయానికి గాయాలు ఓ కారణమన్నారు. ఆటగాళ్లు ఫిట్‌నెస్‌ను లైట్‌గా తీసుకోవడంపై గిల్ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

## వరల్డ్‌కప్ ఫైనల్లో ఓటమితో
## పిల్లాడిలా ఏడ్చేసిన మెస్సీ



తట్టుకోలేకపోయాడు. ఆదివారం న్యూయార్క్ మైదానంలో స్పెయిన్ చేతిలో కంగుతిన్నాన్ని జీర్ణించుకోలేకపోయాడని వెటరన్. నాలుగేళ్ల క్రితం ఖతార్‌లో అర్జెంటీనాను విజేతగా నిలిపిన మెస్సీ, తన సారథ్యంలో వరుసగా రెండోసారి ట్రోఫీ అందిస్తాడు అనుకున్నాడు. కానీ, లీగ్ దశ నుంచి ప్రతి మ్యాచ్‌లో గోల్ కొట్టిన ఈ మాంత్రికుడు తీరు టైటిల్ పోరులో తేలిపోయాడు. దుర్భేద్యమైన స్పెయిన్ డిఫెన్స్‌ను ఛేధించి.. అర్జెంటీనాకు ఆధిక్యాన్ని ఇవ్వలేక.. కప్‌లో గల విధ్వంసంతో మ్యాచ్ చేశారున్న అద్భుతం చేయలేక చప్పలలలోపోయాడని లెజెండ్.

## ఫిఫా వరల్డ్‌కప్..
## ఎవరెవరికీ అవార్డులు దక్కాయంటే



ఫిఫా వరల్డ్‌కప్ చాంపియన్స్‌గా స్పెయిన్ అవతరించిన్న విషయం తెలిసిందే. ఫైనల్లో 1-0 గోల్స్ తేడాతో అర్జెంటీనాను ఓడించింది. అవార్డులివే..

- గోల్డెన్ బాల్ (టోర్నీ బెస్ట్ ప్లేయర్): రోడ్రి (స్పెయిన్)
- సిల్వర్ బాల్: లియోనెల్ మెస్సీ (అర్జెంటీనా)
- బ్రాంజ్ బాల్: కైలియన్ ఎంబాప్పే (ఫ్రాన్స్)
- గోల్డెన్ బూట్: కైలియన్ ఎంబాప్పే (10 గోల్స్, 4 అసిస్ట్)
- సిల్వర్ బూట్: లియోనెల్ మెస్సీ
- బ్రాంజ్ బూట్: జూడ్ బెల్లింగ్‌హామ్ (ఇంగ్లాండ్)
- గోల్డెన్ గ్లోవ్: ఉనాయ్ సిమోన్ (స్పెయిన్)
- ఫిఫా యంగ్ ప్లేయర్ అవార్డు: పావు కుబార్సి (స్పెయిన్)
- ఫెయిర్ ప్లే ట్రోఫీ: నెదర్లాండ్స్

## బాలయ్య-కొరటాల మూవీలో
## ఐశ్వర్య రాజేశ్!



నటసింహం బాలకృష్ణ, డైరెక్టర్ కొరటాల శివ కాంబోలో వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న మూవీకి సంబంధించి ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'సంక్రాంతి వస్తున్నాం'లో భాగ్య పాత్రతో ఆడియెన్స్‌ను విశేషంగా అలరించిన ఐశ్వర్య రాజేశ్ ఇందులో కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం. అయితే గత చిత్రాల మాదిరిగా హీరోయిన్ క్యారెక్టర్‌లో కాకుండా నెగటివ్ పాత్రలో నటించనున్నట్లు తెలుస్తుంది. కానీ దీనిపై మేకర్స్ అధికారిక ఎనౌన్స్‌మెంట్ చేయలేదు. అయితే ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## 'మీ సినిమాలో యాక్ట్ చేసేందుకు రెడీ'-
## రాజమౌళికి పీవీ సింధు ఫన్నీ రిప్లై!



జపాన్ ఓపెన్‌లో చరిత్రాత్మక విజయాన్ని అందుకున్న పీవీ సింధుకు దర్శకధీరుడు రాజమౌళి శుభాకాంక్షలు తెలియజేశారు. పీవీ సింధు అద్భుతమైన కమ్ బ్యాక్‌ను ఆయన కొనియాడారు. అదే విధంగా జపాన్ ఓపెన్ గెలిచిన తొలి ఇండియన్ ప్లేయర్‌గా సింధు ఘనతను సాధించారని గుర్తు చేశారు. తన హిస్టారికల్ విన్నింగ్ మూమెంట్‌ను చూసి దేశం గర్వపడుతోందన్నారు. ఈ సందర్భంగా జక్కన్న ప్రశంసలు కురిపించారు.

'జపాన్ ఓపెన్ గెలిచిన తొలి భారతీయురాలు పీవీ సింధుకు అభినందనలు. అద్భుతమైన కంబ్యాక్, నిన్ను చూసి దేశం గర్వపడుతోంది' - రాజమౌళి

'ధన్యవాదాలు రాజమౌళి సర్. మీ వారణాసి గురించి ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఒకవేళ మీరు తెరకెక్కించే ఏ సినిమాలోనైనా బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పాత్ర ఉంటే అందులో నేను నటించేందుకు సిద్ధంగా ఉంటాను' - పీవీ సింధు

**రైతు మేళా** నేటి నుంచి ప్రారంభం



- జూలై 21 నుంచి 25 వరకు
- వ్యవసాయ ఆధునిక సాంకేతికతలు
- రైతులకు శిక్షణ, ఎగ్జిబిషన్
- స్థానం: ఖమ్మం ఆర్టీసీ మైదానం

**పార్కింగ్ రూల్స్** కొత్త నిబంధనలు అమల్లో

- మొదటి 30 నిమిషాలు ఉచితం
- హాస్పిటల్/మాల్: 1 గంట ఉచితం
- ఫాస్టాగ్ వెరిఫికేషన్ తప్పనిసరి
- ట్రేడ్ లైసెన్స్, GST రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**ఐటీఐ ప్రవేశాలు** మొదటి విడత ముగింపు దిశగా



- జూలై 21తో మొదటి విడత ముగింపు
- 48 ట్రేడ్‌లలో 30,000 సీట్లు
- ఖమ్మం జిల్లాలో 1,800 సీట్లు
- 70% ప్రాక్టికల్ శిక్షణ తప్పనిసరి